17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 18 మే 2024 | పేజీలు 9

## తిరుమలలో వర్షం..చల్లబడ్డ వాతావరణం, పెరిగిన రద్దీ



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలలో శుక్రవారం వర్షం కురిసింది. ఉదయం నుంచి వాతావరణం చల్లగా ఉండడంతో భక్తులకు కొంత ఊరట లభించింది. కాగా వారాంత, ఎన్నికలు పూర్తి అయిన నేపథ్యంలో భక్తులు తిరుమలకు పోటెత్తారు. దీనితో కొండ పైన ఎటు చూసినా భారీ లైను కనిపిస్తున్నాయి. రద్దీ స దర్భంగా శ్రీవారి దర్శనం కోసం సుమారు 30 గంటల వేచిఉండవలసి వస్తుంది.

# తిరుపతి పవిత్రతను దెబ్బతీసిన భూమన కుటుంబం

- వైసిపి అరాచక పాలనతో కూటమికి ఓట్లు వేశారు
- దొంగ ఓట్లను అడ్డుకోవడంలో పెద్దన్న పాత్ర పోషించిన కార్యకర్తలు
- కార్యకర్తలు పోలింగ్ బూత్‌లు వద్ద సైనికులుగా పనిచేశారు
- తిరుపతి నియోజకవర్గ టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి పవిత్రతను ప్రశాంతతను భూమన కుటుంబం దెబ్బతీసిందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ విమర్శించారు. తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయ్ ఇంటర్నషనల్ హెూటల్లో టిడిపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ

మిగతా 5లో



సమావేశంలో మాట్లాడుతున్న మన్నూరు సుగుణమ్మ




# కాయ్ రాజా కాయ్!



- అభ్యర్థుల గెలుపు ఓటుములపై జోరుగా పందాలు
- చిత్తూరు జిల్లాలో భారీగా పెరిగిన ఓటు శాతం
- ఇతర రాష్ట్రాలు జిల్లాలు నుంచి వలస ఓటర్లు ఎక్కువ
- ప్రధానంగా చిత్తూరు జిల్లాలో పలమనేరు, పుంగనూరు, పూతలపట్టు, చిత్తూరు,కుప్పం,గంగాధర్ నెల్లూరు,
- పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురంపైనా భారీ పందాలు

**వి.కోట మేజర్‌న్యూస్:** కాయ్ రాజా కాయ్ అంటూ పందెం రాయుళ్లు అభ్యర్థుల గెలుపు ఓటములపై జోరుగా పందాలు కాస్తున్నట్లు తెలుస్తుంది. చిత్తూరు జిల్లాలో భారీగా ఓటు శాతం నమోదు కావడంతో పోటీలో ఉన్న అభ్యర్థులు ఎవరికి వారే గెలుపు ఖాయం అన్న ధీమాతో ఉన్నారు. ప్రతి గ్రామం, వార్డు స్థాయి నుండి లెక్కల వేసుకుంటూ పందెం రాయుళ్లు పందాలు కాస్తున్నారు. ఈ పందాల్లో కోట్లుతో సాగుతున్నట్లు సమాచారం. పలమనేరు నియోజక వర్గంలో వైకాపా అభ్యర్థి ఎన్.వెంకటేగౌడ గెలుపుపై భారీగా వైకాపాశ్రే ణులు పందాలు కాస్తున్నట్లు తెలుస్తుంది. పలమనేరు నియోజకవర్గంలో ఓటింగ్ శాతం భారీగా నమోదైంది. పురుషులతో పాటు మహిళలు భారీగా ఓటు వేయడానికి రావడంతో ఎవరికి వారే అధికారపక్షం పాలక పక్షం గెలుపు ధీమాతో భారీ అంచనాలతో ఉన్నారు. దీంతో పందాలు కాసే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉంది. కొంతమంది పందెం కాసేవాళ్లు సీని యర్ రాజకీయ

మిగతా 2లో

## వైభవంగా శ్రీ పద్మావతీ పరిణయోత్సవాలు ప్రారంభం

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనాల్లో వివిధ సువాసనలు వెదజల్లే రంగురంగుల పుష్పాలతో భూలోక వైకుంఠాన్ని తలపించే రీతిలో అలంకరించిన మండపంలో శుక్రవారం శ్రీపద్మావతి పరిణయోత్సవాలు శోభాయమానంగా ప్రారంభమయ్యాయి. పద్మావతి పరిణయోత్సవాల్లో మొదటిరోజు అంటే వైశాఖశుద్ధ నవమి రోజైన శుక్రవారం శ్రీమలయప్ప స్వామివారు గజవాహనాన్ని అధిరోహించగా ఉభయనాంచారులు పల్లకిపై పరిణయోత్సవ మండపానికి సాయంత్రం 5.30 గంటలకు వేంచేపు చేశారు. శోభాయమానంగా తీర్చిదిద్దిన పెండ్లిమండపంలో నిత్య నూతన వధూవరులైన శ్రీస్వామివారికి, అమ్మవార్లకు ఎదుర్కోలు, పూలదండలు మార్చుకోవటం, పూలబంతులాట, నూతన వస్త్ర సమర్పణ కోలాహలంగా జరిగాయి. ఆ తరువాత శ్రీస్వామివారికి కొలువు (ఆస్థానం)

మిగతా 5లో





## గంగమ్మకు తోటి వేషాలతో భక్తుల మొక్కులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** తిరుపతి గ్రామ దేవతగా కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా చల్లంగా చూడు గంగమ్మ తల్లీ అంటూ తోటి వేషాలతో భక్తులు గంగమ్మ పాదాల చెంత మోకరిల్లి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీతాతయ్యగుంట గంగమ్మ గంగజాతరలో భాగంగా మూడోరోజు శుక్రవారం భక్తుల తోటి వేషాలతో నగర పురవీధులు హెూరెత్తాయి. ఉదయం నుంచి రాత్రి వరకు తోటి వేషంతో భక్తులు సందడి చేశారు. చిన్నా పెద్ద తేడా లేకుండా, మహిళలు అందరూ గంగజాతర వేషధారణలతో శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి

మిగతా 4లో

# మూడంచెల భద్రత

- ఈవిఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ లను తనిఖీ చేసిన కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి
- కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు
- పోల్డ్ ఈవిఎం స్ట్రాంగ్ రూం సీసీ కెమెరాల పర్యవేక్షణ కంట్రోల్ కేంద్రాన్ని పరిశీలించి రిజిస్టర్‌లో సంతకం చేసిన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం ఈవిఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రత, నిరంతర సిసిటివి పర్యవేక్షణ ఏర్పాట్లు చేశామని

మిగతా 2లో



## ఉత్సవాలకు ముస్తాబవుతున్న లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** సిఆర్ కండ్రిగ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి వార్షికోత్సవాలు కు ఆలయం ముస్తాబ్ అవుతోంది. మే 20న గణపతి పూజతో ప్రారంభమై కలజ స్థాపన, అర్చన హారతి జరుగునని ఆలయ ధర్మకర్త మిట్టపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. 21వ తేదీ వేద పారాయణం, గణపతి పూజ, గణపతి హెూమం, రుద్ర హెూమం, సుదర్శన హెూమం, అభిషేకం అభిషేకం జరుగునని, తిరుమల తిరుపతి ధర్మ ప్రచార పరిషత్ వారిచే హరికథా కాలక్షేపం జరుపబడునని తెలిపారు. మే 22న కలసపూజ, మహా పూర్ణ హారతి, మూల వర్లకు అభిషేకం, స్వామివారికి కల్యాణోత్సవం, సాయంత్రం ఐదు గంటలకు స్వామివారి ఉత్సవ విగ్రహం, దేవర ఎద్దు ఊరేగింపు కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహింపబడునని ఆలయ ధర్మకర్త సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శివయ్య సేవలో ఏపీ క్యాబినెట్ సెక్రటరీ పంకజ్ అగర్వాల్


శివయ్య దర్శనానికి వచ్చిన ఏపీ క్యాబినెట్ సెక్రటరీ పంకజ్ అగర్వాల్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** దక్షిణ కైలాసం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ సెక్రటరీ. ఏపీ ఎస్పిడిసిఎల్ సిఎండి పంకజ్. అగర్వాల్ ఐఏఎస్ కుటుంబ సభ్యులు స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు. వారికి దక్షిణ గాలిగోపురం వద్ద స్వాగతం పలికి అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం దక్షిణామూర్తి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఏపీ ఎస్పీడీసీఎల్ సిబ్బంది. దేవస్థానం సిబ్బంది వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## ఐలా కమీషనర్ కన్నలి తిరుపాలయ్యకు డాక్టరేట్



**నాయుడుపేట మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగిగా వివిధ శాఖలలో పని చేసి ప్రస్తుతం నాయుడుపేట సెజ్, మాంబట్టు సెజ్‌లలో ఐలా కమిషనర్‌గా పని చేస్తున్న కన్నలి తిరుపాలయ్యకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం ప్రకటించింది. "ఇంపాక్ట్ ఆఫ్ అడ్వర్టైజ్మెంట్స్ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు సెమియోటిక్స్ అండ్ అదర్ ఫ్యాక్టర్, ఎ స్టడీ ఆఫ్ కస్టమర్ పెర్సెప్షన్ ఇన్ అమరావతి క్యాపిటల్ రీజన్" అనే అంశంపై ప్రొఫెసర్ డా. జి.అనిత పర్యవేక్షణలో వీరు పరిశోధన చేసారు. విజ్ఞాన సమపార్జనకు వయసుతో సంబంధం లేదని నిరూపించిన కన్నులు తిరుపాలయ్యను పలువురు అభి నందిస్తున్నారు. తిరుపాలయ్య యువతకు ఆదర్శప్రాయుడని స్థానికులు కొనియాడుతున్నారు.

## వడదెబ్బతో వృద్ధుని మృతి



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** మండలంలోని కదురు గ్రామానికి చెందిన బుదురు సుబ్బానాయుడు(సుబ్బయ్య)(78) శుక్రవారం వడదెబ్బతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వారం రోజుల కిందట బహిర్భూమికి వెళ్లిన సుబ్బయ్య వడదెబ్బ సోకడంతో ఇంటికి వచ్చిన ఆయన స్పృహ తప్పి పడిపోయాడు. కుటుంబ సభ్యులు ఆయన్ను వరదయ్యపాలెంలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స అనంతరం కోలుకుంటున్న ఆయన శుక్రవారం మృతి చెందారు.

## నయీమ్ సేవలు అభినందనీయం



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** జనసేన నాయకులు పేటేటి చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ నయీమ్ సేవలు అభినందనీయమని జనసేన పార్టీ నాయకులు పేటేటి చంద్రనీల్ అన్నారు. గూడూరు పట్టణం లోని హాస్పిటల్ రోడ్డు అల్ ఇస్లాం పవర్ టూ ల్స్ షాపు వద్ద శుక్రవారం జనసేన నాయకుడు, చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ నయీమ్ 60 మంది పేరుపేద లకు బిరియానీ ప్యాకెట్లు పేటేటి చంద్రనీల్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, దివ్యాంగులు, వృద్ధులకు ఒక్కపూటనైనా భోజనం అందించా లనే ఉద్దేశ్యంతో గత పదేళ్లుగా ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా భోజన ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నయీమ్ నిర్వహించడం గొప్పవిషయమన్నారు. నయీమ్ ను యువత స్ఫూర్తి గా తీసుకుని సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. అల్ ఇస్లాం పవర్ టూల్స్ నిర్వాహకులు, చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ నయీమ్ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి వ్యాపారంలో వచ్చే లాభంలో కొంత భాగాన్ని కేటాయి స్తున్నట్లు తెలిపారు. శక్తి ఉన్నంతవరకూ ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమా న్ని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో అల్ ఇస్లాం పవర్ టూల్స్ షాప్ సిబ్బంది పాల్గొన్నారు..

# కాయ్ రాజా కాయ్!

(మొదటి పేజీ తరువాయి...)

నాయకులు,పత్రికా విలేకరులు,మేధావులు సూచనల మేరకు పందాలు కాస్తున్నట్లు తెలుస్తూ ఉంది.కాయ్ రాజా కాయ్ అంటూ పందెం రాయుళ్లు అభ్యర్థుల గెలపోటుములపై పందాలు కాసే పనిలో పడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చిత్తూరు జిల్లాలోని పలమనేరు నియోజకవర్గంలో పందాలు సాగుతున్నప్పటికీ వాటిపైనే ఎక్కువగా ఫోకస్ పెట్టారు.చిత్తూరు జిల్లాలో కుప్పం నియోజకవర్గంలో పోలింగ్ లో అగ్రగామిగా నిలిచింది అదేవిధంగా మిగిలిన నియోజకవర్గం 80% పైగా ఓటింగ్ శాతం పెరగడంతో కుప్పం, పలమనేరు, పుంగనూరు,చిత్తూరు, నియోజకవర్గాల్లో అభ్యర్థులపై పందాలు జోరుగా సాగుతున్నాయి మిగిలిన నియోజకవర్గాల్లోనూ పందాలు సాగుతున్నప్పటికీ వాటిపైనే ఎక్కువగా ఫోకస్ పెట్టారు.ప్రధానంగా పిఠాపురం నియోజకవర్గంలో జనసేన అని,సినీ నటుడు పవన్ కళ్యాణ్ పోటీ చేశారు.దీంతో పవన్ కళ్యాణ్ పై వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి వంగ గీత గెలుస్తుందని పందెం రాయుళ్లు కోట్లులో పందాలుకు దిగుతున్నట్లు సమాచారం.అయినా సామాజిక వర్గానికి చెందిన నేతలే ఎక్కువగా పందాల్లో మునిగి తేలునట్లు సమాచారం. ప్రధానంగా పలమనేరు నియోజకవర్గం యన్.అమర్నాథ్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని ఎక్కువమంది పందాలు కాస్తున్నట్లు సమాచారం.పలమనేరు నియోజకవర్గంలో అమర్నాథ్ రెడ్డి పై ప్రజల్లో వ్యతిరేకత భావన ఉందని సమాచారం కరోనా కష్టకాలంలో పలమనేరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ఆటో అమర్నాథ్ రెడ్డి టిడిపికి రాజీనామా చేసి 2014లో వైకాపా తీర్థం పుచ్చుకొని ఎమ్మెల్యేగా గెలుపొంది. టిడిపి అధికారంలోకి రావడంతో యూటర్న్ తీసుకొని మరల టిడిపి తీర్థం పుచ్చుకున్నమనాథరెడ్డిపై పలమనేరు నియోజకవర్గ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత భావం ఉంది.గెలుపు నల్లేరుపై నడకే అని పలమనేరు నియోజకవర్గ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. పందెం రాయుళ్లు కోట్లు రూపాయలు పందాలు కొంతమంది ఈపాటికి కాయగా మరి కొంతమంది జోరుగా పందాలు కాసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. పందెం రాయలపై చర్యలు తీసుకుంటామని ఒకపక్క పోలీస్ శాఖ వ్యతిరేకలు చేస్తున్నప్పటికీ సీక్రెట్ గా పందాలు కాస్తున్నారు. ఇరు పార్టీల నేతలు తమ నేతుల గెలుపుపై ముమ్మరంగా మధ్యవర్తిని పెట్టుకొని పందాలు కాస్తున్నారు. అభ్యర్థి గెలిచిన తర్వాత మధ్యవర్తి దగ్గరున్న నగదు పందెం రాసిన వ్యక్తికి అందజేస్తారు. ఇది గతం నుండి అన్నవాయితీగా జరుగుతున్న పంతే కాక కొంతమంది పోటీలో ఉన్న అభ్యర్థులు సైతం భారీగా పందాలు కాస్తున్నట్లు సమాచారం. ఆ అభ్యర్థులు ఖర్చు ఎక్కువగా ఉంటుంది. ఆ ఖర్చులకు తగ్గట్లుగా కొంతమంది అభ్యర్థులు పందాలు కాస్తున్నట్లు సమాచారం. తాను గెలిస్తే ఎన్నికల్లో పెట్టిన ఖర్చు మొత్తం పందెం రూపంలో వచ్చే అవకాశాలు ఉంటాయి. అందులో భాగంగా వారు భార్యగా పందాలు కాయడం ఆనవాయితీగా జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా చిత్తూరు పార్లమెంట్ అన్ని నియోజకవర్గాల్లో పురుషులతో సమానంగా మహిళలు ఓట్లు వేయడంతో మహిళలు తమకే ఓట్లు వేశారన్న ధీమాతో రెండు పార్టీల అభ్యర్థులు ఉన్నారు. మొత్తం మీద జిల్లా వ్యాప్తంగా పందెం రాళ్ళు పెట్రేగిపోతున్నారు.

## మూడంచెల భద్రత

(మొదటి పేజీ తరువాయి...)

కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో పోల్డ్ ఈవిఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ లను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూం ల వద్ద ఏర్పాటుచేసిన భద్రతా చర్యలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ భద్రతా చర్యలు, ఓట్ల లెక్కింపు ప్రక్రియపై ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. 23- తిరుపతి(ఎస్సి) పార్లమెంట్ నియోజక వర్గం, 7 అసెంబ్లీ నియోజక వర్గం ఈవిఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. పరిశీలన అనంతరం సందర్శకుల పుస్తకంలో కలెక్టర్ సంతకం చేశారు. ఈవిఎంలు భద్రతకు అమర్చిన సిసి కెమేరాలు దృశ్యాలను సిసిటివి కంట్రోల్ రూమ్ నందు పరిశీలించారు. మూడంచెల భద్రత... జిల్లాకు సంబంధించి 7 అసెంబ్లీ నియోజకవర్గాల ఈవిఎంలను కౌంటింగ్ కేంద్రంలో ఉంచి మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. మొదటి అంచెలో కేంద్ర సాయుధ బలగాలు, రెండవ అంచెలో ఆర్మ్ డ్ రిజర్వ్ పోలీసులు, మూడవ అంచెలో స్థానిక పోలీసులు 24 గంటలు పాటు రక్షణను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు అదితి సింగ్, నిషాంత్ రెడ్డి, నరసింహులు, అదనపు ఎస్పీ కుల శేఖర్, డిఆర్ఓ పెంచల కిషోర్, పోలీస్ ఉన్నతాధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో రాజంపేట తెలుగుదేశం నేత సుగవాసి బాలసుబ్రమణ్యం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** రాజంపేట అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం శుక్రవారం శ్రీకాళహస్తీరస్వామిన దర్శించుకున్నారు. ఆయన సమీప బంధువైనటువంటి శ్రీకాళహస్తీశ్వర స్వామి ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. శ్రీకాళహస్తి జ్ఞాన ప్రసన్నంబికా సమేత వాయులింగేశ్వర స్వామి



సన్నిధిలో పూజలు నిర్వహించి, జరగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసినటువంటి "సుగవాసి బాలసుబ్రమణ్యం మంచి మెజారిటీతో గెలుపొందాలని ఆకాంక్షిస్తూ స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి,అనంతరం తీర్థప్రసాదాలు, స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం సుగవాసి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ సార్వత్రిక ఎన్నికల్లో న్యాయానికి, అన్యాయానికి జరుగుతున్నటువంటి యుద్ధమని ఆగబలంతో అర్థబలంతో జగన్మోహన్ రెడ్డి ఎన్నో కుయుక్తులు సృష్టించి గెలుపొందాలని ఆశతో ముందుకు వచ్చాడని బాబు పాలన రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని, నిరుద్యోగ యువతీ, యువకుల జీవితాలను వెలుగు నింపేది ఒక చంద్రబాబు అని, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే ఏకైక మార్గం బాబు పాలనే రావాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంతా అశోక్, కంతా మునిరత్నం, కంతా సుబ్బు, సుగవాసి రూజీత్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## మంచి ఆహారపు అలవాటులతో రక్తపోటు నియంత్రణ

**: డాక్టర్ యు శ్రీహరి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోని, తద్వారా రక్తపోటు నియంత్రణ సాధ్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యు శ్రీహరి తెలిపారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యు శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ రుయా హాస్పిటల్ సుపేరింటెండెంట్ కార్యాలయం నుంచి మెడికల్ కాలేజ్ సర్కిల్ వరకు చేరుకొని మానవహారంతో రక్తపోటు పై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పకుండ బీపీ పరీక్షలు చేసుకోవాలని, క్రమం తప్పకుండ మందులు వాడాలని, వైద్యుల సూచనల మేరకు జీవన శైలిలో మార్పులు చేసుకుంటూ ఆరోగ్యకర ఆహారపు అలవాట్లు అలవరుచుకొని శారీరక వ్యాయామం చేసి రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. రుయా సుపేరింటెండెంట్ డాక్టర్ రవి ప్రభు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సోడియంను పరిమితంగా ఉపయోగించాలని, రక్తపోటు పరీక్షలు తరచూ చేసుకోవాలని




ఆరోగ్యకర జీవన ప్రమాణాలు అలవరచు కొనుట ద్వారా గుండె సంబంధిత వ్యాధులు నియంత్రణలో వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ సుబ్బారావు, డిపిఎమ్ఓ శ్రీనివాసులు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాసరెడ్డి, మాస్ మీడియా అధికారి బాబు నెహ్రూ రెడ్డి, జిల్లా ఎపిడిమాలాజిస్ట్ లావణ్య, పద్మావతి, రూపకుమార్, నర్సింగ్ సుపేరింటెండెంట్ లు, పి హెచ్ సి వైద్యాధికారులు,నర్సింగ్ విద్యార్థులు, సూపర్వైసర్లు ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురామకృష్ణంరాజుకు సన్మానం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ జిల్లా రైతు అధ్య క్షులు నాగేశ్వరరాజు, మండలానికి చెందిన తెలుగుదేశం నాయకులు సంధాని, తిరుపతి పర్యటనలో ఉన్న ఎంపీ రఘురాం కృష్ణంరాజును మండలానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

# పనిచేసాం డబ్బులు ఎక్కడ సారు...?

### - నాలుగు వారాలు పనిచేసిన చేతికి అందని నగదు
### - శిరసనంబేడులో ఉపాధి కూలీలు ఆందోళన

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని శిరసనంబేడు గ్రామంలోని బీసీ కాలనీకి చెందిన ఉపాధి హామీ కూలీలు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఎదుట ఉపాధి హామీ పనులు చేసాం మా డబ్బులు ఎక్కడ సారు అంటూ ఆందోళన చేపట్టారు. కూలీల వివరాల మేరకు గత నాలుగు వారాల నుండి ఉపాధి హామీ పనులు చేస్తుండగా మొదటి వారంలో ఆరు రోజులు పనిచేసిన దానికి క్షేత్ర సహాయకులు మల్లికార్జున్ ( లత ) మూడు రోజులకే బిల్లు పెట్టడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మిగతా మూడు వారాలు పనిచేసిన ఎటువంటి బిల్లు పెట్టకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై క్షేత్ర సహాయకుడిని అడగగా కూలీలకు వ్యంగ్యంగా సమాధానం చెప్పారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై మండల పరిషత్ అభివృద్ధి అధికారి అన్నపూర్ణ రావుకు కూలీలు వినతి పత్రం అందించి మా సమస్యను వెంటనే పరిష్కరించవలసిందిగా వారిని కోరారు. స్పందించిన ఎంపీడీవో అన్నపూర్ణ రావు తక్షణమే మరో రెండు రోజుల్లో మీ సమస్యకు పరిష్కారం అందిస్తామని వారు గట్టి హామీ ఇచ్చారు. దీంతో ఉపాధి హామీ కూలీలు కార్యాలయం నుండి వెనిదిరిగారు.



## తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో రెండు ప్రమాదాలు

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలలో మొదటి ఘాట్ రోడ్డులో ప్రమాదం. తిరుమల నుంచి తిరుపతికి వెళ్ళే మొదటి ఘాట్ రోడ్డులో బోల్తా పడిన వాహనం.





తమిళనాడుకు చెందిన భక్తులకు స్వల్ప గాయాలు. భక్తులకు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ప్రమాదం జరిగిన భక్తులను అంబులెన్స్‌లో రుయా హాస్పిటల్‌కు తరలించారు.

# వైసీపీకి వ్యతిరేకంగా ఓట్లు వేస్తే చంపేస్తారా

### - ఎన్డీఏ కూటమి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** కొట్టుకుంటూ , చంపుకుంటూ పోవడం మంచి పద్ధతి కాదు. చింతవరం అంటే అడవి కాదు, మీరు చెప్పిందే వినాలా , మంచి పద్ధతి కాదు గూడూరులో ఎటువంటి సమస్యలు లేవు రాపూర్ నుండి గూడూరుకి అభ్యర్థి వచ్చాడో రౌడీ మూకలను ప్రోత్సహిస్తున్నారు. రౌడీ ఎస్ఐ అంజిరెడ్డి జాగ్రత్త ఇబ్బంది పడుతావు నీ రౌడీయిజాన్ని దింపుతాం పోలీసు యూనిఫామ్ ఏసుకొని మా కార్యకర్తలను కొడతావా డీఎస్పీని బదిలీ చేయాలి, రౌడీ ఎస్సై అంజిరెడ్డి సస్పెండ్ చేయాలి టిడిపి జిల్లా అధ్యక్షులు నరసింహా యాదవ్ ముఖ్య అతిధిగా పట్టణంలోని పార్టీకార్యాలయం నందు చింతవరం ఘటన పై మీడియా నిర్వహించిన ఎన్ డి ఏ కూటమి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఎలెక్షన్ లలో మా కార్యకర్త జాలారి గోపాల్ పార్టీకి పనిచేస్తున్నారని కక్ష కట్టి తీవ్ర గాయాలు ఆయేలాగ వారిపై దాడిచేశారు. అతను ఇప్పుడు హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. విష్ణు వర్ధన్ రెడ్డి రౌడీ షీటర్ అని చెప్పినా అన్ని బూతులు సందర్శనకు అనుమతి ఇచ్చారు. ఓటేయని వారిని కొట్టుకుంటూ చంపుకుంటూ పోవడం ఎంతవరకు సమంజసం. విష్ణు వర్ధన్ రెడ్డి ఇంత చేస్తున్నా డిఎస్పీ, ఎస్సై పోలీసులు ఇంత జరుగుతున్న ఏం చేస్తున్నారు. అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నా పట్టించుకునే నాదుడే లేడు. ఏది న్యాయమో దాడిలో పాల్గొన్న యువత తల్లిదండ్రులు ఆలోచించాలి. బాధితుడి గోపాల్ వాగ్మూలం తీసుకోలేదు. కేసును నీరుగారుస్తున్నారు. మీ ఇళ్లలో వాళ్లకు ఇలా జరిగితే ఇలానే స్పందిస్తారా సారు. వెంటనే 307 కేసు కట్టాలి. విష్ణు వర్ధన్ రెడ్డిని అరెస్ట్ చేసి జైలుకు పంపాలి. లేదంటే ఇంకా విచ్చలవిడి దౌర్జన్యాలు జరుగుతాయి. ఆపేవాడు లేకుండా పోతారు. టిడిపి వాళ్ళం చింతవరం వస్తే..! మీ పరిస్థితి ఎంటి ఆలోచించుకోవాలి, మాకు వ్యవస్థ మీద గౌరవం ఉంది కాబట్టి పై అధికారులు చెప్పినట్లు చేస్తున్నాం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. ఈ విషయాలపై చర్యలు తీసుకోకపోతే ప్రైవేట్ కేసులు పెడుతాం. చిల్లకూరు లో రామచంద్రా రెడ్డిని ఏ విధంగా కొట్టారో అందరికీ తెలుసు. డిఎస్పీ తప్పుడు కేసులు కట్టించడం మంచి పద్ధతి కాదు. డిఎస్పీ ని బదిలీ చేయాలి. చిల్లకూరు ఎస్ ఐ అంజి రెడ్డి ని సస్పెండ్ చేయాలి. నీతులు మాట్లాడిన ఎమ్మెల్సీ చింతవరం ఘటనకు ఏం చెప్తారు ? రాపూరు నుంచి అభ్యర్థి వచ్చినప్పటి నుంచి ఇలాంటి సంఘటనలు. తెదేపా వారిని పిలిపించి బెదిరించే పనులు చేస్తున్నారు. నోటీసులు లేకుండా స్టేషన్‌కు వచ్చేది లేదు. కొట్టుకోవడం ప్రజల ఆకాంక్ష కాదు. అభివృద్ధిలో పోటీ పడాలి. ఎమ్మెల్సీగా ఉండి ఇప్పటి వరకు ఎన్ని నిధులు తెచ్చారు. మీ బిడ్డల్ని విష్ణు వర్ధన్ రెడ్డి దగ్గరకు పంపితే మీ బిడ్డల జీవితాలు నాశనం అవుతాయని చింతవరం ప్రజల కు తెలుపుతున్న. నీ ఊరిలో జరిగిన అభివృద్ధి అంతా తెలుగుదేశం పార్టీ హయాంలో చంద్రబాబు నాయుడు చలవతోనే అని గుర్తుపెట్టుకోవాలి. వెంటనే డీఎస్పీ ని బదిలీ చేయాలి, యస్ ఐ ని సస్పెండ్ చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, ఉచ్చూరు వెంకటేశ్వర రెడ్డి, బిల్లు చెంచురామయ్య,రవీంద్ర రెడ్డి,యన్ నరసింహులు, జనార్దన్ రెడ్డి, పెంచలయ్య,జీ రమణ
య్య,తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఎస్ఆర్ పురం మండలం మెదవాడ గ్రామానికి చెందిన కీర్తి శేషులు శ్రీరాములు జిల్లా విద్యాశిక్షణ సంస్థ డైట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ గుండెపోటుతో మృతి చెందాడు. ఇతనికీ మొదటి వర్ధంతి సంద ర్భంగా వారి కుటుంబ సభ్యులు భార్య రాజేశ్వరి కుమారుడు నవీన్ కుమార్తెలు లోకి హర్ష వీరు కుటుంబ సమేతంగా రాస్ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదానం పండ్లు స్వీటు ఏర్పాటు చేయడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అన్నదానం నిర్వహిస్తామన్నారు.



# విచారణకు పిలిచి వ్యక్తిని చితకబాదిన ఎస్సై

### - కులం పేరుతో దూషించారని దళితుల ఆరోపణ
### - ఎస్సై లాఠీతో కొట్టిన దెబ్బలు చూపుతున్న బాధితుడు వెంకటేశ నాయక్

**రామకుప్పం, మేజర్‌న్యూస్:** తనను కులం పేరుతో దూషించి, లాఠీతో కట్టా రంటూ రామకుప్పం మండలం వీర్నమలతాండాకు చెందిన వెంకటేష్నాయక్ గురువారం ఎస్ఐ శివ కుమార్ కు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు.. సోదరులైన వెంకటేష్ నాయక్, షణ్ముఖనాయక్, లోకేంద్రనాయక్ వీర్నమలతాండా సమీపంలోని పొలాల్లో వేర్వేరుగా నివాసం ఉంటున్నారు. వీరు బెంగళూరులో కంప్రెసర్ బండ్లు పెట్టుకుని, కూలిపనులు చేసుకుంటు న్నారు. ఓట్లేయడానికి వీరంతా స్వగ్రామానికి వచ్చారు. కాగా, వెంకటేష్ నాయక్ కు వచ్చే అదనపు పనులను లోకేంద్రనాయక్కు ఇస్తుండటంపై, మరో సోద రుడు షణ్ముఖనాయక్ ఆగ్రహంతో ఉన్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి తమ ఇంటి ముందు కత్తులు నూరుతున్న షణ్ముఖనాయక్, అతడి భార్య మంజు, కుమారుడు బాలాజీనాయకన్ను చూసి ఎందుకిలా చేస్తున్నా రని వెంకటేష్నాయక్ ప్రశ్నించగా, నీ కుటుంబాన్ని చంపడానికంటూ వారు దుర్భాషలాడారు. వెంటనే షణ్ముఖనాయక్ కత్తితో వెంకటేష్ కుడిచేతిపై నరి కాడు. అడ్డు వచ్చిన వెంకటేష్నాయక్ కుమారుడు ఠాగూర్నాయక్ను బాలా జీనాయక్ కర్రతో తలపై కొట్టాడు. లోకేంద్రనాయక్ కుమారుడు ఈశ్వర్నా యక్ వచ్చి వారిని కాపాడారు. ఠాగూర్నాయక్ను కుప్పం పీఈఎస్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై బుధవారం వెంకటేష్నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు షణ్ముఖనాయక్, మంజు, బాలాజీనాయక్పై ఎస్ఐ కేసు నమోదు చేశారు. అనంతరం వెంకటేష్నాయక్ తోపాటు షణ్ముఖనాయక్, లోకేశ్నాయక్ ను ఎస్ఐ తన గదికి పిలిపించారు. అదే సమయంలో ఆయనకు ఫోన్ వచ్చిం ది. ఆ తర్వాత వారిని దుర్భాషలాడారు. దీనిపై ప్రశ్నించగా, కులం పేరుతో దూషించి, లాఠీతో కొట్టారని బాధితులు ఆవేదన చెందారు. అదే సమయంలో స్టేషనుకు వచ్చిన టీడీపీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణానాయక్ చూసి.. వారిని ఎందుకు కొడతారంటూ ఎస్ఐని అడగ్గా, అతడినీ దుర్భాషలాడుతూ బొక్కలో వేస్తానని బెదిరించారన్నారు. ఎస్ఐపై తగు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వెంకటేష్నాయక్ తన ఫిర్యాదులో కోరారు.

**చర్యలు తీసుకోకపోతే నిరసన...**

దళితులు, గిరిజనులపై దాడులు చేస్తున్న రామకుప్పం ఎస్సై శివ కుమార్ పై చర్యలు తీసుకోకపోతే నిరసన చేప డతామని తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు మునస్వామి, జిల్లా కార్యదర్శి జయశంకర్, మాజీ జడ్పీటీసీ బాలాజీ నాయక్, జిల్లా అధ్యక్షుడు కృష్ణా నాయక్ గురువారం పేర్కొన్నారు. ఆది వారం లోపు చర్యలు తీసుకోవాలని విలేకర్ల సమావేశంలో డిమాండ్ చేశారు. దీనిపై ఎస్ఐ శివకుమామర్ వివరణ కోరగా.. ఇదంతా టీడీపీ నేత కృష్ణానాయక్ ఆడిస్తున్న నాటకమని ఆరోపించారు. తాను ఎవ రినీ కులం పేరుతో దూషించలేదని, లాఠీతో కొట్టలేదన్నారు.




# నేటి నుండి ఊరందూరు చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

**శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయం ఊరందూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామివారి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ఈనెల 28 వరుకు జగుతాయని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థాన అనుబంధ ఆలయమైన ఊరందూరు గ్రామంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో ప్రతి ఏడాది జరిగే బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవం నిర్వహిస్తారు. ఈ నెల 18 తేదీ (నేటి శనివారం) నుండి 28తేదీ వరకు వైభవంగా జరుగును. 18వ తేదీ అంకురార్పణతో మొదలవుతుంది. 19వతేదీ స్వామివారి ధ్వజారోహణం జరుగుతున్నారు. బ్రహ్మోత్సవాల పనులను, విద్యుత్ దీపాలకరణ పారిశుద్ధ్యం పనులును పరిశీలించామన్నారు. ధ్వజాస్తంభానికి మెరుగులు దిద్దే పనులు కూడా పూర్తి అయ్యాయన్నారు. అక్కడ జరిగి పనులు కూడా సంతృప్తి చెందడం జరిగింది. అక్కడ ఉన్న ఆలయ అధికారులు ఆలయ అర్చకులతో మాట్లాడి బ్రహ్మోత్సవాలలో ఎటువంటి ఆటంకం భక్తులకు కలగకుండా ఉండే విధంగా చూసుకోవాలి తెలియజేశారు. ప్రతిరోజు అన్ని రకాల ద్రవ్యాలతో అభిషేకాలు హెూమాలు అతి వైభవంగా నిర్వహించాలని అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా అక్కడ ఉన్న ఎలక్ట్రికల్ సమస్యను గుర్తించి వెంటనే దేవస్థానం ఎలక్ట్రికల్ ఏఈ సంప్రదించి వెంటనే పరిష్కారం చేశారు. క్యూ లైన్ లో కూడా భక్తులకు ఫ్యాన్లు ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులకు సూచించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరూ కూడా పాల్గొని శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిలకించి దేవదేవుని సేవించి శ్రీవారి కృపాకటాక్షములకు పాత్రులు కాగలరని కోరారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఉంచి ఉచిత ప్రసాదాలు సేకరించిలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఏఈ వేణు గోపాల్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ, ఎలక్ట్రికల్ ఏఈ మురళి, సబ్ టెంపుల్స్ ఇంచార్జ్ లక్ష్మయ్య, చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, దుర్గా ప్రసాద్. అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెఎస్, వేద విశ్వవిద్యాలయం ఎంఓయు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వైదిక సాహిత్యంలో నిక్షిప్తమై వైజ్ఞానిక విశేషాలను లోకానికి అందించడం కోసం మూడు సంవత్సరాల కాలవ్యవధితో భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖకు సంబంధించిన భారతీయ జ్ఞానపరంపరా విభాగం (ఐకెయస్)తో శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఒప్పందం చేసుకున్నారు. శుక్రవారం ఉపకులపతి రాణీ సదాశివమూర్తి, భారతప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ కు చెందిన భారతీయ జ్ఞానపరంపరా విభాగానికి జాతీయ సమన్వయ కర్త ప్రొఫెసర్ జి.సూర్య నారాయణ మూర్తి, ఆద్వర్యంలో ఒప్పందంలో ప్రధానంగా ఆవిషయాలపై ఆవగాహన చేసుకున్నారు. ఉపకులపతి రాణీ సదాశివమూర్తి ఎంఓయులోని ప్రధాన లక్ష్యాలను తెలియజేశారు. ఐకేఎస్ కథనాలు రాయడం ద్వారా పురాతన వేద గ్రంధాలలో ప్రామాణికమైన అనువాదాలను అన్ని భారతీయ భాషల్లోకి తీసుకు రావడం జరుగుతుందన్నారు. తద్వారా కంటెంట్ అభివృద్ధి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మాన్యుస్క్రిప్ట్ డిజిటలైజేషన్, కేటలాగింగ్, డిస్క్రిప్టివ్ కేటలాగ్, పురాతన పురాణాల నుండి శాస్త్రీయ కంటెంట్‌తో సామాజిక ఔచిత్యం గల గ్రంథాలను గుర్తించడం, వాటిని సవరించి ప్రచురించడం జరుగుతుందన్నారు. వివిధ రంగాలలో వేద జ్ఞానాన్ని అర్థం చేసుకోవడానికి అభినందించడానికి శిక్షణా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఐకేఎస్ ద్వారా వేద మూలాలపై సెమినార్లు, వర్క్ షాప్స్ కాన్ఫరెన్స్‌లు, శాస్త్రార్థ గోష్టి చేపట్టి వివిధ వేద మూలాలకు సంబంధించిన విషయాలపై మోనోగ్రాఫ్ సిరీస్‌ను ప్రచురించడం జరుగుతుందన్నారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో సాంప్రదాయ స్వరాలు, పారాయణ సంప్రదాయాలను సంరక్షించడానికి వేద పఠనం, వివిధ ఆచారాల ఆడియో–విజువల్ రికార్డులను రూపొందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య రాధా గోవింద త్రిపాఠి, డీన్ ఆచార్య గోలి సుబ్రహ్మణ్య శర్మ, ఆచార్య రాధే శ్యామ్, ఆచార్య యమ్‌వియన్ పవన్ కుమార్, విశ్వవిద్యాలయం ఫైనాన్స్ ఆఫీసర్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

# తోటి వేషాలతో భక్తుల మొక్కులు

(మొదటిపేజీ తరువాయి)



చేరుకొని ఆలయ ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కొందరు భక్తులు తమ కుటుంబ సమేతంగా ఆలయం వద్ద పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కు లు భాగంగా ఆలయంలోని అమ్మవారి మూలవిరాట్టుకు అభిషేకం నిర్వహించారు. విశేష పూజల అనంతరం ప్రత్యేక అలంకరణలో అమ్మవారిని కొలువు తీర్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని జాతర మొక్కులు తీర్చుకున్నారు. దీంతో గంగమ్మ ఆలయం భక్తజనంతో కిక్కిరిసింది.

**జాతరలో నేడు 'దొరవేషం'...** శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతరలో భాగంగా నాలుగవ రోజు శనివారం సాంప్రదాయ బద్దలన కైకాల కులస్థులు, చాకలి కులస్థులు అనువంశికంగా దొర, మంత్రి వేషాలు వేస్తారు. ఇందులో భాగంగా కైకాల కులస్థుడు దొరవేషాన్ని, చాకలి కులస్థుడు మంత్రి వేషాన్ని ధరిస్తారు. వీరి పక్కన తోటివాడు పాలేగాడి కోయ్య శిరస్సును చేతపట్టుకొని ఉంటారు. ఇలా వీరు దొర, మంత్రి వేషాలు ధరించి డప్పు వాయిద్యాల నడుమ నగరంలోని పురవీధులు తిరుగుతూ ఇంటింట పూజలు అందుకుంటారు. ఈ వేషాలను భక్తులెవరూ వేసుకు గంగబొట్లు పెట్టుకొని, వేపాకు చేతపట్టి భక్తులు గంగమ్మను దర్శించుకొని మొక్కులు తీర్చుకోనున్నారు.







# కూటమి గెలుపుతో వైసీపీ ఇంటికి వెళ్లడం ఖాయం

**కేంద్రం రాష్ట్రంలో ఎన్డీఏ పాలనకు ప్రజలు ఆశీర్వదించారు**

**- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఓటమిన్ అభ్యర్థుల గెలుపుతో వైసిపి ఇంటికి వెళ్ళడం ఖాయమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పై దాడిలో వైసిపి అల్లరి మూకలు దాడిని ఖండిస్తూ దాడిలో ఉపయోగించిన పెట్రోలు బాంబులు, రాళ్లు , సమ్మెటలను ప్రదర్శించి మాట్లాడారు. వైసిపి ఐదేళ్ల అరాచక పాలనలో దోపిడీ దౌర్జన్యాలు భరించలేక ప్రజలు ఎన్డీఏ కూటమికి ఓటు వేశాంన్నారు. జూన్ 4న వచ్చే ఫలితాలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వైసిపి అరాచక హత్య రాజకీయాలు ఎలా ఉంటాయో ప్రజలకు తెలిసేలా వివరించారు. రాష్ట్రంలో సీఎం జగన్ పాలనలో అవినీతికి మద్దతు ధరలుగా అధిక వ్యవహరిస్తున్నారని, రానున్న ఎన్‌డిఏ ఫోటోని ప్రభుత్వంలో అవినీతి అధికారులకు శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైసిపికి తొత్తుగా ఐపాక్ టీం మరోసారి వైసిపి పాలన రానున్నదని చేస్తున్న ప్రచారం ద్వారా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. వైకాపా ప్లాన్ ఈ ఎన్నికల్లో బెడిసి కొట్టిందన్నారు. వైసీపీకి కొమ్ము కాస్తున్న అధికారులను సైతం సస్పెండ్ అయ్యారన్నారు.

జగన్ విదేశీయ పర్యటనకు వెళ్లే ముందు మూడు చేసిన అభివృద్ధిని చూసేందుకు యూపీకి వెళ్లాలన్నారు. విశాఖ నుంచి కుప్పం వరకు వైసిపి అవినీతి హత్యా రాజకీయాలు కొనసాగాయన్నారు. బీహార్‌కు మించి ఏపీలో హింసాత్మక ఘటనలకు తెర లేపారన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్క అధికారికి శిక్ష తప్పదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు వరప్రసాద్, మల్ల కుప్పం శేఖర్, బాల భాస్కర్, దయనిధి, నాదముని పాల్గొన్నారు.




వైసీపీ అల్లరి మూకలు దాడి చేసిన ఆయుధాలను ప్రదర్శిస్తున్న భాను ప్రకాష్ రెడ్డి













## వైభవంగా పద్మావతీ పరిణయోత్సవాలు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

జరిగింది. ఈ క్రతువుల అనంతరం చతుర్వేద పారాయణం, మలహారి, దేశిక, సౌరాష్ట్ర, వారహి, కాదన కుతూహల, నీలంబారి రాగాలు, వివిధ తాళాల వాయిద్యాల నడుమ స్వామి అమ్మవార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పిదప ఆర్జిత భక్తులకు వస్త్ర బహుమానం, ప్రసాద వితరణ జరిగింది. ఆ తరువాత శ్రీదేవి భూదేవి సహితుడైన స్వామి బంగారుతిరుచ్చిపై అశేష భక్తజనం మధ్య ఊరేగుతూ ఆలయ ప్రవేశం చేయడంతో తొలిరోజు వివాహ వేడుక ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈఓ ఏ వి ధర్మా రెడ్డి, శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.









## తిరుమల పవిత్రతను దెబ్బతీసిన భూమన కుటుంబం

(మొదటిపేజీ తరువాయి)

మే 13వ జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి నగరంలో ప్రశాంత వాతావరణంలో భారీ ఎత్తున ఓటర్లు అంతా తమ హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సృష్టించిన వైసీపీ ప్రభుత్వం అంతం అవ్వాలని కోపంతో ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు వేశారన్నారు. గత ఎన్నికల్లో కంటే జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలో ఓటింగ్ శాతం అమాం తంగా పెరిగిందన్నారు. వైసిపి పాలన నచ్చక ప్రజలం దరూ ఏకధాటిపై కూటమికి మద్దతుగా నిలిచారన్నారు. పోలింగ్ బూతులు వద్ద టిడిపి కార్యకర్తలు సైనికులుగా పనిచేశారన్నారు. ఎన్నికల్లో దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నించిన విషయం తెలిసిందేనని, దొంగ ఓట్లను అడ్డుకోవడంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్దన్న పాత్ర పోషించారన్నారు. దొంగ ఓట్లు వేసేందుకు భూమన కుటుంబం తీవ్రంగా ప్రయత్నం చేసిందన్నారు. ఓడిపోతామని గ్రహించి చంద్రగిరి నియోజకవర్గంలో వైసీపీ గూండాలో హత్య రాజకీయాలు ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. రాష్ట్రంలో జరిగిన విధ్వంసాన్ని ప్రజలు గమనిస్తున్నారని, వైసిపి అల్లరి మూకలు చేసిన విధ్వంసాన్ని అడ్డుకోవడంలో ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఎలక్షన్ రోజున ప్రజలు పాల్గొని ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తిరుపతి సీట్ ను జనసేన పార్టీకి చెందిన ఆరణీ శ్రీనివాసులుకు కేటాయించారని, శ్రీనివాసులు గెలుపు కోసం తెలుగు దేశం పార్టీ క్యాడర్ జనసేన పార్టీ అభ్యర్థి గెలుపుకు క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇన్చార్జి, వార్డు ప్రెసిడెంట్ సెక్రటరీ వార్డ్ కమిటీ నగర కమిటీ అన్ని అనుబంధ సంఘాలు ఏకతాటిపై కృషి చేశారన్నారు. జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి కూటమి ఎమ్మెల్యేగా ఆరణి శ్రీనివాసులు, ఎంపి అభ్యర్థిగా వరప్రసాదరావులు భారీ మెజారిటీలతో గెలవనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు బుల్లెట్ రమణ, డంపురి భాస్కర్ యాదవ్, సూరా సుధాకర్ రెడ్డి, డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి, నగర అధ్యక్షులు వట్టికుంట్ల శంకర్ నారాయణ, రుద్రకోటి సదాశివం, విజయలక్ష్మి, కుమారమ్మ, మహబూబ్ బాషా, దినకరన్, వినుకొండ సుబ్రమణ్యం, నియోజకవర్గం పరిధిలోని రాష్ట్ర, జిల్లా నగర అనుబంధ సంఘాల నాయకులు, మహిళా కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, డివిజన్ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా విజయ వినాయక కల్యాణం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని సింగిరిగుంట గ్రామంలో వెలసియున్న విజయ వినాయక స్వామివారి కళ్యాణం శుక్రవారం అంగ రంగ వైభవముగా జరిగింది. గ్రామంలో వెలసిన విజయ వినాయకస్వామి వారి దేవ స్థానంలో సిద్ధి,బుద్ధిలతో కలసి ఉత్సవ విగ్రహాలకు అంగరంగ వైభవంగా వేదపండితుల ఆధ్వర్యంలో జరిగింది. అదే విధముగా కళ్యాణం జరిగిన అదేరోజు రాత్రి పుష్పపల్లకి పైన కళ్యాణ విజయ వినాయకుడు సతుల సమేతంగా గ్రామమంతా ఊరేగింపు జరుగునని గ్రామపెద్దలు నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, చుట్టుప్రక్కల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.



## కంపా రాజేష్‌కు డాక్టరేట్ ప్రదానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఆర్థిక శాస్త్ర విభాగపు పరిశోధక విద్యార్థి కంపా రాజేష్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి మూడే దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్వీయూ మాజీ రిజిస్ట్రార్, ఆర్థికశాస్త్ర విశ్రాంత ఆచార్యులు మేడసాని దేవ రాజులు మార్గదర్శకత్వంలో "ట్రెండ్స్ అండ్ సప్లై రెస్పాన్స్ బిహేవియర్ ఆఫ్ మేజర్ ఫుడ్ అండ్ నాన్ ఫుడ్ క్రాప్స్ ఇన్ రాయలసీమ రీజియన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" అనే అంశంపై సిద్ధాంత గ్రంధాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించినట్లు వెల్లడించారు. ఇందుకుగాను అతనికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు తెలిపారు. కంపా రాజేష్ పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్‌లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించినట్లు వివరించారు. ప్రస్తుతం ఆయన తిరుపతిలోని ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాలలో ఆర్థిక శాస్త్రం అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. రాజేష్‌కు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు శుభాకాంక్షలు తెలిపారు.



## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ తిరుపతి గంగమ్మ తల్లికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం బ్యాండ్ వాయిద్యాల నడుమున రెడ్డి సంఘం వారు ర్యాలీగా వచ్చి శ్రీ తిరుపతి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చెంగారెడ్డి, జయప్రకాశ్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, రమేష్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,రెడ్డి గోవింద్ రెడ్డి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## తిన్నెలపూడిలో కోటమ్మ తల్లి గ్రామోత్సవం

**కోట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కోట మండల పరిధిలోని తిన్నెలపూడి గ్రామంలో శుక్రవారం కోటమ్మ తల్లి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆనవాయితీ ప్రకారం ముందుగా కోట పట్టణంలో వెలసియున్న కోటమ్మ తల్లి నగలను, గంగపెట్టెను తిన్నెలపూడి గ్రామానికి తీసుకెళ్లి ఆ నగలతో గ్రామదేవత కోటమ్మ తల్లిని అలంకరించి కోటమ్మ తల్లి ఉత్సవ విగ్రహంతో తిన్నెలపూడి, లక్ష్మక్క కండ్రిగ గ్రామాల్లో భారీ ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారు ఊరేగుతున్న సమయంలో ఆయా గ్రామాల భక్తులు అడుగడుగునా కొబ్బరికాయలు కొట్టి వెదురు పొంగళ్ళు పెట్టారు. విచిత్ర వేషధారణలతో, కాకినాడ బ్యాండ్ ట్రూప్‌తో దశాబ్ద కాలం తర్వాత ఈ తరం యువకులు గ్రామదేవత అమ్మవారి ఉత్సవాలను కన్నులు పండుగ నిర్వహించారు.



# రాజకీయ కక్షతో తప్పుడు కేసులు పెట్టడం న్యాయమా

- పులివర్తి నానిపై జరిగిన హత్యాయత్నంతో మా కుమారులకు సంబంధం లేదు
- న్యాయం చేయకపోతే.... కుటుంబమంతా ఆత్మహత్య చేసుకుంటాం..!
- సంఘటన సమయంలో మా వాళ్ళు ఇంటిదగ్గరే ఉన్నారు..
- మా కుమారులపై పెట్టిన తప్పుడు కేసులను తొలగించాలి
- సంబంధం లేని వారి పై తప్పుడు కేసులు పెట్టారంటూ బాధిత కుటుంబ సభ్యుల ఆవేదన

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై మంగళవారం మహిళా యూనివర్సిటీలో జరిగిన హత్యాయత్నం కేసులో రామచంద్రాపురం మండలం అనుపల్లి పంచాయతీ గడ్డకింద పల్లె గ్రామానికి చెందిన ఎద్దుల భాస్కర్ రెడ్డి, కామసాని సాంబశివారెడ్డి లను రామచంద్రాపురం ఎస్ఐ చిరంజీవి విచారణ పేరుతో పిలిపించి అక్రమ కేసులు బనాయించారని, కూలి పనులు చేసుకొనే తమకు కడుపుకోత మిగిల్చారని సాంబశివారెడ్డి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం అనుపల్లి పంచాయతీ గడ్డ కింద పల్లి గ్రామంలో భాస్కర్ రెడ్డి సాంబశివారెడ్డి తల్లిదండ్రులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. విచారణ పేరుతో నా కుమారులను తీసుకెళ్లిన రామచంద్రాపురం పోలీసులు ఇప్పటివరకు మా కుమారుడు ఎక్కడున్నారో పోలీసులు తెలపడం లేదని, హత్యాయత్నం కేసులో తమకు సంబంధం లేనప్పటికీ కేవలం రాజకీయ కక్షతో తమపై తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. తమ కుమారుని వెంటనే విడిపించకపోతే తాము కుటుంబ సమేతంగా ఆత్మహత్యకు పాల్పడతామని, దీనికి పోలీసులే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని భాస్కర్ రెడ్డి తల్లిదండ్రులు తెలియజేశారు. ఘటన జరిగిన సమయంలో మా వాళ్ళు ఇద్దరూ మహిళా యూనివర్సిటీ పరిసర ప్రాంతాలలో లేరని, మా స్వగ్రామంలోని మాకు సంబంధించిన ఫ్యాక్టరీలో కార్యకలాపాలు సాగిస్తున్నామని అందుకు సంబంధించిన సీసీటీవీ వీడియో రికార్డులు పరిశీలించాలని, ఎద్దుల భాస్కర్ రెడ్డి భార్య విలేకరుల ద్వారా పోలీసులను కోరారు. కేవలం వైసీపీలోని ఒక వర్గం వారి పైనే కేసు నమోదు కావడం పలు అనుమానాలకు దారితీస్తుందని లేదా అనుపల్లి పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు తమపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా తమకు సంబంధంలేని కేసులలో ఇరికించారని, దీనిపై పోలీసులు సమగ్ర విచారణ చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాము ఈసీకి ఫిర్యాదు చేసి న్యాయపోరాటం చేస్తామని, సమాజంలో తమ పరువు మర్యాదలకు భంగం కలిగించిన వారిని కోర్టుకు ఈడ్చుతాం అని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.





## విరబూసిన మే పుష్పాలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర ఇంటి ప్రహరీ లోపల మే పుష్పాలు విరభూశాయి. ఈ పుష్పాలు సంవత్సరంలో మే నెలలో మాత్రమే వస్తాయి. ఎర్రగా నిగనిగ లాడే ఈ పుష్పాలు రోజు రోజుకీ తన రంగును కోల్పోతాయి. ఇవి నేల లో ఉండే దుంప ల నుండి వస్తాయి. మే పుష్పాలు యొక్క దుంపలు కావలసిన వారు దేవేంద్రను సంప్రదించ వలెనని నదిగా ఆయన కోరారు.



## పిల్లలకు వేసవి శిక్షణ శిబిరం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** వేసవి శిక్షణ శిబిరంలో పిల్లలు ఆటలు ఆడుతూ పాడుతూఉన్నారని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు వి.తులసినాదం నాయుడు అన్నారు. కళామందిరంలో ప్రారంభమైన నైతిక విలువలపై ఉచిత వేసవి తరగతులనుఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పిల్లలకు విలువలు నేర్పడం బాగా తగ్గిపోయిందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు నీతి కథలునీతి పద్యాలు చెప్పాలన్నారు. కథల పుస్తకాలు కొని ఇవ్వాలన్నారు. తమ శిక్షణలో రోజు కథలు చెప్పడం పద్యాలు నేర్పించడం సూక్తులను చెప్పి వివరించడం పిల్లలచే మాట్లాడించడం ఆటలు ఆడించడం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జొన్నవిత్తుల శ్రీరామ చంద్రమూర్తి, చంద్రశేఖరయ్య, సంస్థ కార్యదర్శి పుష్ప, విద్యార్థులు పాల్గొన్నారు.



# పేద వారికి సహాయం చేయడమే ఆనందం

- శ్యామ సుందర పురం యూత్

**కోట, మేజర్‌న్యూస్:** దేవుడు ఇచ్చిన దానిలో కొంత పేదలకు సహాయం చేయడంలో ఎంతో సంతోషం ఉంటుందని శ్యామ సుందరపురం యూత్ సభ్యులు అన్నారు. శుక్రవారం కోట మండలం దళితవాడ సమీపంలో ఉపాధి హామీ పథకంలో కూలి పనులు నిర్వహిస్తున్న కూలీలకు కోట మండలం శ్యామసుందరపురం గ్రామానికి చెందిన యువత ఆకురాతి బాలాజీ,కలగంద అనిల్, శ్రీనులు వారి సొంత వ్యయంతో రెండు వందల మంది కూలీలకు శీతల పానీయాలు (బాదం మిల్క్)అందించారు. శ్యామసుందరపురం యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం కావడంతో ఎండలు విపరీతంగా పెరిగి పేదవారిని సైతం పనులకు పోనీకుండా చేస్తున్న తరుణంలో వారి జీవనాధారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పనులలో కూలి పనులు చేస్తున్న వారికి వడదెబ్బ తగలకుండా వారి ఆరోగ్య పరిరక్షణ కోసం తమ వంతుగా శీతల పానీయాలు అందించడం జరిగిందని తెలిపారు.ఈ నేపథ్యంలో కోట ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి హామీ పథకం కూలీలు యువత కు కృతజ్ఞతలు తెలిపారు.



## నాటు బాంబు పేలి శునకానికి గాయాలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** నాటు బాబు పేలి శునకానికి గాయాలైన సంఘటన చౌడేపల్లి లో చోటుచేసుకుంది రైతు కథనం మేరకు... మండలంలోని పంచాయితీ కేంద్రం దుర్గ సముద్రంకు చెందిన చెంగారెడ్డికి బుటకపల్లి సమీపంలోని ఆంజనేయ స్వామి గుట్ట వద్ద కొంతమేర పొలం ఉంది యథా ప్రకారం శుక్రవారం పొలం పనులు చేస్తుండగా తన పెంపుడు శునకం పక్కనే ఉన్న దాదేపల్లి హైదర్ మామిడి తోటలోకి వెళ్ళింది. కొంతసేపటికి పెద్ద శబ్దం రావడంతో వెళ్లి చూడగా అడవి జంతువులకని వేసిన నాటుబంబు పేలి శునకానికి గాయాలయ్యాయి. ఇటీవల కాలంలో పొలాల వద్ద వన్యప్రాణులకు నాటు బాంబులు తీయడం ఈ ప్రాంతంలో పరిపాటి అయ్యింది. శునకం కాకుండా ఎవరైనా మనుషులు తోటలోకి వెళ్లి ఉంటే ప్రాణ నష్టం జరిగిందేది. అయినా ఈ ప్రాంతంలో అక్కడక్కడ నాటు బాంబులు అమర్చినట్లు తెలుస్తోంది. దీంతో ఈ ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వేటగాళ్లపై నిఘా ఏర్పాటు చేసి నాటు బాంబుల నుంచి రక్షించాలని స్థానిక రైతులు కోరుతున్నారు. గాయపడ్డ పెంపుడు శునకాన్ని మదనపల్లి ఆసుపత్రికి తరలించారు.



## అమ్మవారి చెంత అన్నదానం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో శుక్రవారం దేవస్థాన ఛైర్మన్ వి.నాగరాజారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత అన్నదానము చేయడము జరిగినది. ఈ కార్యక్రమం నందు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వారం ఉచితంగా సి.యస్.నవీన్ కుమార్, మిత్రులు, పలమనేరు వారు అన్నదానంనకు కూరగాయలను, వేణు, బోయకొండ వారు అన్నదానంనకు అరటి ఆకులను విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు జి.భారతి, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి చంద్రమౌళి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దేవస్థాన ఛైర్మన్ వి.నాగరాజారెడ్డి వర్షం కారణంగా దేవస్థాన కార్యాలయంలో ప్రమాదవశాత్తూ జరిగిన షార్ట్ సర్క్యూట్ వలన డ్యామేజీ అయిన వాటిని త్వరతగతిన పునరుద్ధరించడానికి ప్రస్తుతము జరుగుచున్న పనులకు పరిశీలించి తగు సూచనలు చేయడము జరిగినది.



## బోయకొండలో రాహుకాల అభిషేక పూజలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రెండవ ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న బోయకొండ గంగమ్మ ఆలయంలో సాంప్రదాయబద్ధంగా రాహుకాల అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ వి.నాగరాజ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం అమ్మవారి ఆలయంలో రాహుకాల అభిషేకాలు జరిగాయి. ఛైర్మన్ నాగరాజ రెడ్డి మాట్లాడుతూ రాహుకాల అభిషేకాలు నిర్వహిస్తే తమకు ఎంతో మేలు జరుగుతుందనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం అన్నారు.అదేవిధంగా బోయకొండ గంగమ్మ వారిని దర్శించుకోవడానికి ప్రతిరోజు సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తుంటారని, వారికి సులభంగా అమ్మవారి దర్శనం,మెరుగైన సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్రమౌళి మరియు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజలందరిని చల్లగా చూడు తల్లి

**తిరుపతి గ్రామ దేవత గంగమ్మను దర్శించుకున్న కిరణ్ రాయల్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి గ్రామ దేవత తాతయ్యగుంట గంగమ్మ ను జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్ దర్శించుకున్నారు. గంగ జాతర సందర్భంగా శుక్రవారం వెయ్యి కళ్ల దుత్తలతో జనసేన నేతలు సుమన్ బాబు, శ్రీనివాసులు, కుమార్, రాజేంద్ర, భాను, జానకిరామ్‌లతో కలిసి ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కిరణ్ రాయల్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, తిరుపతిలో ఆరణి శ్రీనివాసులు గెలవాల ని అమ్మవారిని దర్శిం చుకుని మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు.



# న్యూ స్విఫ్ట్ కారు మార్కెట్లోకి విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రేణిగుంట రోడ్డులోని భార్గవి ఆటో మొబైల్స్ షోరూంలో శుక్రవారం సాయంత్రం సరికొత్త స్విప్ కారు జెడ్ సీరీస్ ఇంజన్తో మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్బీఐ బ్యాంక్ ఆర్ఎం. ఎస్.వెంకటేశ్వరరావు హాజరై కొత్త స్విఫ్ట్ జెడ్ సీరీస్ కారు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ కొత్త స్విఫ్ట్ కారు యువతరానికి నచ్చేలా, కొత్త డిజైన్లో మెచ్చేలా అత్యాధునిక డిజైన్లో మారుతి వారు మార్కెట్లోకి విడుదల చేశారని తెలిపారు. ఇందులో ఎల్ ఎక్స్ నుంచి 6 ఎయిర్ బ్యాగ్స్ ఇవ్వడంతో సేఫ్టీ కూడా మెరుగుగా ఉందన్నారు. ఇన్నా గ్రామ్ ఇన్ఫ్యూయిన్ తరుణ్ మాట్లాడుతూ ఈ కారు సిగ్నేచర్ ర్రాప్ ఆరౌండ్ డిజైన్ అండ్ బోమరింగ్ డీఆర్ఎల్ఎతో, మస్కులర్ బ్లెడ్ డిజైన్లో మార్కెట్లోకి అందుబాటులోకి రావడం జరిగిందన్నారు. భార్గవి ఆటో మొబైల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కొండా నిరంజన్ రెడ్డి, ఈడీ కొండా ఈశ్వర్రెడ్డి మాట్లాడుతూ ఈ సరికొత్త స్విఫ్ట్ కారుకు ఇప్పటి వరకు మార్కెట్లో 29 లక్షల కస్టమర్లు హాపీనెస్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. స్విఫ్ట్ బెస్ట్ ఫ్యూయల్ కేఎంపీఎల్ 25,75లో ఈ మోడల్ లభిస్తుందని తెలిపారు. అంతేకాక ఈ న్యూ జెడ్ సీరీస్ స్విఫ్ట్ అత్యధిక పూచర్లతో పాటు అత్యధికమైన మైలేజీతో పాటు 9 రకాల రంగులలో మార్కెట్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్సీయర్, ఇన్యూరెన్స్ సిబ్బంది, భారవి ఆటో మొబైల్ సీజీఎం. సిబ్బంది పాల్గొన్నారు.




# ఛలో వెంకటగిరికి తరలిరండి

**- దళిత నేత పులి శ్రీకాంత్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రపంచ మేధావి రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వెంకటగిరిలో తలను నరికి ఆయనను అవమానించిన విషయం ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే, అందులో భాగంగా ప్రజా సంఘాలు దళిత సంఘాలు. అంబేద్కర్ వారసులు కలిసి ఏకపక్ష నిర్ణయంతో ఛలో వెంకటగిరి పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా తిరుపతి పార్లమెంటరీ ఉన్న అంబేద్కర్ వారసులు, జై భీమ్ ఆర్మీ సైనికులు, వివిధ సంఘాల ప్రజా నాయకులు, దళిత సంఘ నాయకులు, రాజ్యాంగం పట్ల గౌరవం ఉన్న ప్రతి ఒక్కరు జరగబోయే చలో వెంకటగిరి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానాన్ని నిలదీస్తూ మన ఐక్యతను భారతదేశం నలుమూలన తెలియజేయాల్సిందిగా తిరుపతి జిల్లా దళిత నేత పులి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ జీవంతో ఉన్నప్పుడు ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఈ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంతేకాకుండా భారతదేశం ప్రపంచ దేశాల మధ్య తల ఎత్తుకునే విధంగా గొప్ప రాజ్యాంగాన్ని రచించి ఒక క్రమశిక్షణలో భారతదేశం నడుస్తుందంటే కేవలం అది రాజ్యాంగం వలనే జరుగుతుందని మనకందరికీ తెలిసిన విషయమే అటువంటి రాజ్యాంగ రూపు రూపకర్తకు భారత దేశంలో అడుగడుగున అవమానాలు జరుగుతుంటే ప్రభుత్వాలు స్పందించలేని స్థితిలో ఉన్నాయి. ప్రపంచ దేశాల్లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలు పెడుతూ ఆయన నినాదం జై భీమ్ అనే పదం ప్రపంచ దేశాల ప్రజల్లో మారుమోగుతుంటే మనదేశంలో అంబేద్కర్‌ని అవమానించడంలో కొంతమంది పైశాచిక ఆనందం పొందుతున్నారు. అటువంటి వారికి బుద్ధి చెప్పాలంటే తప్పనిసరిగా మన ఐక్యతను చాటుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. కావున ప్రతి ఒక్కరిని మేము కోరుకునేది ఒకటే మీరందరూ 20వ తేదీ సోమవారం ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు ఈ ఛలో వెంకటగిరి కార్యక్ర మంలో పాల్గొని అంబేద్కర్ పట్ల ఉన్న అభిమానాన్ని ప్రతి ఒక్కరు చాటగలరని కోరారు.

# ఆ సంఘమిత్రపై చర్యలు తీసుకోండి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం బోనుపల్లి ఆ సంఘమిత్రపై చర్యలు ఉండవా ఆధారాలున్నా కూడా ఆగడం ఎందుకు. ఆయనో నియంత ఆయన చెప్పిన వారికి ఓటు వేయాలని ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ గ్రామాలలో మహిళలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఓ పార్టీకి ఓటు వేయాలని హుకుం జారీ చేశాడు. అదే కాదండోయ్ అతనే స్వయంగా నగదును కూడా పంపిణీ చేశాడు. వాటన్నిటిని ఆధారాలతో చూపించి వీడియోలు కూడా ఉన్నతాధికారులకు అందజేశారు. అతని మీద చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇతని వెనుక ఎవరున్నారు, ఎందుకు అతనను కాపాడుతున్నారు, ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే ఎంతటి వారికైనా వేటు తప్పదు. గ్రామాలలోని వాలంటరీలను కూడా అక్కడే విధుల నుంచి బహిష్కరిస్తున్నారు. ఎన్నికలలో ఎంతో మంది ఉన్నతాధికారులకు బదిలీలు తప్పలేదు. అయితే ఈ బోనపల్లి గ్రామంలో ఓ సంఘమిత్రపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇకనైనా ఎన్నికల కమిషన్ ఇతనుపై యాక్షన్ తీసుకుంటుందా ...లేదా ఆ అధికారి అండదండలతో అతనిపై చర్యలు ఉండవా వేచి చూడాలి. వివరాల్లోకెళితే. తొట్టంబేడు మండలం బోనుపల్లి గ్రామానికి చెందిన సంఘమిత్ర వేణు 12వ తారీఖున ఓటింగ్ వేయడానికి ముందు రోజు గత ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ పార్టీకి ఓటు వేయాలని డ్వాక్రా మహిళలకు చెబుతూ అదే రోజు సాయంత్రం డ్వాక్రా మహిళలకు అతనే స్వయంగా నగదు తీసుకు వెళ్లి పంపిణీ చేస్తున్న దృశ్యాన్ని వీడియో రూపంలో తీసి ఉన్నతాధికారులకు పంపించారు. అయితే ఆ విషయంపై మండల స్థాయి అధికారులు విచారణ చేపడుతున్నామని చెప్పారు. ఆ సంఘమిత్రకు సంబంధించిన ఆ శాఖ ఉన్నతాధికారి గోప్యంగా ఉంచాల్సిన వేణు వీడియోలను అతనికి పంపించి బోనపల్లి దళితవాడలో గొడవలు సృష్టించాడని ఆ గ్రామస్తులు అంటున్నారు. ఆ సంఘమిత్ర గురించి ఆయనకు ఎవరు ఫోన్ చేసి సమాచారం అడిగిన వెంటనే అతనకు ఆ ఫోన్ నెంబర్ ఇచ్చి వారికి బెదిరింపు కాల్సు చేయిస్తున్నారు. ఓ అధికారిగా తన సిబ్బందిపై చర్యలు తీసుకోవలసిన ఆయనే ఎన్నికల కోడ్‌ను కూడా లెక్కచేయకుండా తన సిబ్బందికి సహకరించడంలో ఆంతర్యమేమిటని గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన పత్రికల్లో కథనాలు వచ్చిన అతనిపై చర్యలు ఎందుకు తీసుకోలేదు. ఇప్పటికైనా ఆయనపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

**శ్రీకాళహస్తి ఆర్డీఓ రవి శంకర్ రెడ్డి వివరణ**

ఈ విషయంపై ఆర్డీఓను వివరణ కోరగా బోనపల్లి గ్రామానికి చెందిన సంఘమిత్ర వేణుపై విచారణ చేపట్టాము నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని ఆయన తెలిపారు.

# హింసాత్మక ఘటనలకు తావులేదు

- అన్ని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలి
- సి ఈ ఓ ముఖేష్ కుమార్ మీనా
- కౌంటింగ్‌కు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నాం
- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎన్నికల పోలింగ్ సమయంలో పోలింగ్ తర్వాత పలు జిల్లాల్లో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో మరియు కౌంటింగ్ ఏర్పాట్ల సన్నద్ధతపై, ఈసిఐ సూచనల దృష్ట్యా ఆం.ప్ర రాష్ట్ర సిఎస్ కేఎస్ జవహర్ రెడ్డి, డిజిపి, సిఈఓ ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో సిపి, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేస్తూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు కౌంటింగ్ ఏర్పాట్లు చేపట్టాలని, ఈవిఎం స్ట్రాంగ్ రూం వద్ద అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు, సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాలని, ఎలాంటి హింసాత్మక ఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తిరుపతి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు ఉండాలని సూచించారు. డిజిపి మాట్లాడుతూ ఫేక్ న్యూస్ ప్రచారం చేసే చానెల్, కేబుల్ టీవీ, సోషల్ మీడియా, ప్రింట్ మీడియాల పై తప్పక సంబంధిత సెక్షన్ ల కింద చర్యలు ఉంటాయని, ఏదైనా అనుమానాలు ఉన్నప్పుడు సంబంధిత అధికారులతో మాట్లాడి వివరణ తీసుకుని ప్రచురించాలని తెలిపారు. సెక్షన్ 144 సిఆర్పిసి అమలు చేయాలని సూచించారు. సిఈఓ మాట్లాడుతూ పోల్డ్ ఈవిఎం స్ట్రాంగ్ రూం లకు డబుల్ లాక్ ఏర్పాటు చేయాలని, మూడంచెల భద్రత, మెయిన్ ఎంట్రన్స్ వద్ద స్థానిక పోలీస్ యంత్రాంగం చెకింగ్, పర్యవేక్షణ ఉండాలని, సెకండ్ లేయర్ లో రాష్ట్ర సాయుధ బలగాల వారు ఉంటారని, కౌంటింగ్ విధులు కేటాయించబడిన వారికి మాత్రమే అనుమతి ఉంటుందని, మూడవ లేయర్ కేంద్ర సాయుధ బలగాలు అత్యంత కట్టుదిట్టమైన భద్రత, సీసీ కెమెరాల పర్యవేక్షణ, అధికారులు స్ట్రాంగ్ రూం సందర్శన కొరకు వస్తే వారు స్ట్రాంగ్ రూం బయట పరిశీలించాక సందర్శకుల రిజిష్టర్ నందు వివరాలు నమోదు చేయాలనీ సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీ స్ట్రాంగ్ రూం సందర్శన చేయాలని సూచించారు. రిటర్నింగ్ అధికారి, సీనియర్ పోలీస్ అధికారి సందర్శన చేసి జిల్లా ఎన్నికల అధికారికి రిపోర్ట్ సమర్పించాలని స్పష్టం చేశారు. సరియైన బ్యారికాడింగ్ ఏర్పాటు ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఫేక్ న్యూస్ ప్రచారం పై తప్పక చర్యలు ఉంటాయని తెలిపారు. కలెక్టర్ వివరిస్తూ కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎంట్రన్స్ ప్రాంతాల్లో అదనపు పోలీస్ భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పి శ్రీనివాస రావు, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఎన్నికల సెక్షన్ సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

# కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**– జాయింట్ కలెక్టర్ ఆర్ఓ పి.శ్రీనివాసులు**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల లో బాగంగా ఎస్ వి సెట్ కళాశాల నందు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాట్లును పరిశీలించిన జాయింట్ కలెక్టర్ 172. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ మణికంఠ చెందొలు, డి ఆర్ ఓ.బి.పుల్లయ్య, ఆర్డీఓ చిత్తూరు పూతల పట్టు అసెంబ్లీ నియోజకవర్గం రిటన్నింగ్ అధికారి జి.చిన్నయ్య లతో కలసి ఎస్ వి సెట్ కళాశాల నందు ఓట్లు లెక్కింపు కేంద్రాల కు సంబంధించి ఏర్పాటు చేస్తున్న కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల లో బాగంగా ఎస్వి సెట్ కళాశాల నందు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాట్లు ను పరిశీలించారు.ఐ డి కార్డు, ప్రొసీడింగ్ కాఫీ ఉంటేనే ఎస్వి సెట్ కళాశాలలో నికి అనుమతించాలని పోలీసు అధికారులకు సూచించారు. సార్వత్రిక ఎన్నికల లో బాగంగా చిత్తూరు జిల్లాలో ఒక పార్లమెంటిరీ నియోజకవర్గం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈ నెల 13న జరిగిన ఎన్నికల ఓట్లు లెక్కింపు జూన్ నెల నాలుగవ తేదీన ఎస్ వి సెట్ నందు ఓట్లు లెక్కింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన తెలిపారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సీసీ కెమెరాలు అభ్యర్థులు, పార్టీల ఏజెంట్లు కు అవసరమైన సీటింగ్ ఏర్పాటు చేయాలని సంబందితా అధికారులను ఆదేశించారు.కమాండ్ కంట్రోల్ రూమ్ నందు ఏడు నియోజకవర్గాలకు సంబంధించి ఏడు టీవి లు ఏర్పాటు చేయడం జరిగిందని,నియోజకవర్గానికి ఒక్క టివి ఏర్పాటు చేయడంతో కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి స్ట్రాంగ్ రూమ్స్ ను పరిశీలించుకోవచ్చునని, జూన్ నాలుగు న ఓట్లు లెక్కింపు ప్రక్రియను కంట్రోల్ రూమ్ పరిశీలించుకోవచ్చునని తెలిపారు. రాజకీయ పార్టీల కు సంబంధించి అభ్యర్థులు లేదా ఏజెంట్లు కంట్రోల్ రూమ్ కు వచ్చినప్పుడు వారి నుండి సంతకాలు తీసుకోవాలని, కమాండ్ కంట్రోల్ రూమ్ నందు మూడు సిపుట్ల గా విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని,వారికి ఐ డి కార్డులు ఇవ్వాలని కలెక్టరేట్ ఏ ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్పీ అరిపుల్లా, కమ్యూనికేషన్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ నరసింహులు, ఏఆర్ఓలు శ్రీనివాసులు రెడ్డి,విజయలక్ష్మి, విద్యుత్, ఆర్అండ్‌బి వివిధ శాఖల ధికారులు, ఎమ్మెల్యే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ మణికంఠ చెందొలు

# మిస్ టీన్ గ్లోబల్ ఇండియా 2024 విజేతగా సంజన వరద

- పోటీలలో ఒకటవ రన్నరఫ్ బహుమతి స్వీకరణ
- సోషల్ మిడియాలో ఇన్ ఫ్లుయెన్సర్ అవార్డు, పాపులర్ అవార్డులు
- సంజనకు పలువురు అభినందనలు - ఇండియాకి వన్నెతెచ్చిందని కితాబు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** జైపూర్‌లో స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్‌కి చెందిన ది పేజెంట్ స్టార్ మిస్ టీన్ ఇండియా నిర్వహించిన ఈవెంట్ మిస్ టీన్ గ్లోబల్ ఇండియా 2024 టైటిల్‌ను తిరుపతి జిల్లా చంద్రగిరి చెందిన అలత్తూరు మోహన్, పద్మవతి మనమరాలు, అలత్తూరు పావని సుబ్రమణ్యం కుమార్తె సంజన వరద గెలుచుకొని భారతదేశం గర్వపడేలా చేసింది. ఈనెల 7 నుండి మే 12 వరకు మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగిన మిస్ టీన్ గ్లోబల్ 2024 పోటీలో భారతదేశానికి సంజన వరద ప్రాతినిధ్యం వహించింది. ఈపోటీలలో ఆమె 1వ రన్నరప్‌గా నిలిచింది. 18 సంవత్సరాల సంజన వరద బెంగూళూరులోని ఓ కళాశాలలో బె.టెక్ ద్వీతీయ సంవత్సరం చదువుతూ గతంలో జాతీయస్థాయిలో ఈ అవార్డును గెలుచుకుంది. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో ఒకటవ రన్నరప్ గా నిలిచి రికార్డు సృష్టించింది. మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగిన పోటీలలో వివిధ దేశాలకు చెందిన యువతులు పాల్గొనగా అందులో నిలిచి భారతదేశం తరపున రన్నరఫ్ గా కిరీటాన్ని అందుకుంది. ఈ ప్రతిష్టాత్మక విజయంతో పాటు, సంజన వరద సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ అవార్డు మరియు పాపులర్ అవార్డును కూడా అందుకుంది. ఇంకా ఆమె తన ఫౌండేషన్, పిత్తా పౌండేషన్ ద్వారా నిరుపేదలకు సహాయం చేయడంలో ఆమె గణనీయమైన కృషికి అత్యుత్తమమైన దాతృత్వ అవార్డుతో గ్లోబల్ సంస్థ సత్కరించింది. 12 దేశాలకు చెందిన పోటీదారులతో పోటీ పడుతున్న సంజన వరద విజయం ఆమెకు, ఆమె కుటుంబానికి, యావత్ భారతదేశానికి గర్వకారణం.



**పలువురు అభినందనలు :** జైపూర్‌లో స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్‌కి చెందిన ది పేజెంట్ స్టార్ మిస్ టీన్ ఇండియా నిర్వహించిన ఈవెంట్ మిస్ టీన్ గ్లోబల్ ఇండియా 2024 టైటిల్‌ను కైవసం చేసుకున్న సంజన వరదను పలువురు అభినందించారు. ఈసందర్భంగా రాష్ట్రస్థాయి అధికారులు, నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు ఆమెను అభినందించారు. చంద్రగిరిలో ఓ సాదరణ కుటుంబంలో పుట్టిన సంజన వరద అంతర్జాతీయ స్థాయిలో రాణించడం గొప్పవిషయమని పలువురు చంద్రగిరి వాసులు వెల్లడించారు. మరంత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆశించారు.



**మిస్ ఇండియానే నాలక్ష్యం: సంజన వరద**

అంతర్జాతీయ స్థాయిలో మిస్ ఇండియా కీరీటాన్ని సాధించడమే తమ ధ్యేయమని, దానికోసమే కష్టపడుతానని స్టార్ మిస్ టీన్ ఇండియా గ్రహిత సంజన వరద అన్నారు. ఆమె మిడియా ప్రతినిధితో మాట్లాడుతూ ఇంకాకష్టపడి ఉన్నత స్థానానికి రావాలని అందుకే కష్టపడి చదువుతానన్నారు. నాకు స్టడీస్ ముఖ్యమని, తాను చేస్తున్న సేవా కార్యక్రమాలు ముఖ్యమన్నారు. సమాజ శ్రేయస్సుకు దోహదం చేస్తామని, పేద ప్రజలను ఆదుకుంటామని ఆమెవెల్లడించారు.

# వైష్ణవీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయం లోని ఆంజనేయ స్వామి వారిని, వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు. అశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలమ నిర్మాణ దాత వినోద్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య

ఇన్‌చార్జ్‌లు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో జర్నలిజంలో ఆసక్తి కలవారు తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట, వెంకట గిరి, గూడూరు నియోజక వర్గాలకు ఇంచార్జలు కావలెను.

మరిన్ని వివరాల కొరకు కింద కనబరచిన వారిని సంప్రదించగలరు.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు

నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.

మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## శ్రీవారి సేవలో ఆర్ఆర్ఆర్



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని ఉండి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామ కృష్ణంరాజు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం శ్రీవారి అభిషేక సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.... ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల ఆర్ఆర్ఆర్ మీడియతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు సిఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసి, సంక్షేమ., అభివృద్ధి పాలన అందించాలని కోరుకున్నట్లు తెలిపారు. టీడీపీకి 125 నుంచి 150 సీట్లు వచ్చే అవకాశం ఉందని. వైసీపీకి కేవలం 25 సీట్లు వస్తుందని ఆయన అన్నారు. నా మాట నిజం అవుతుందో జగన్‌మాట నిజం అవుతుందో 4 వ తేదీ తేలనుందని తెలిపారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు





**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం శ్రీవారి అభిషేక సేవలోతెలంగాణ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావులు, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి శ్రీదేవి వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.... ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారులకు నివాళులర్పించిన మంత్రి ఆర్.కె.రోజా

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ఎస్.బి.ఆర్ పురంలో ఒకే కుటుంబంకు చెందిన ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. దీంతో ఎస్.బి.ఆర్ పురం శోక సముద్రంలో మునిగిపోయింది. ఈ విషయం తెలిసిన మంత్రి రోజా మృతి చెందినచిన్నరులకునివాళులర్పించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామనిహామీఇచ్చారు. వడమాలపేట మండలం ఎస్.బి.ఆర్ పురం గ్రామంలో చెరువులో నీట మునిగి మృతి చెందిన ముగ్గురుచిన్నారులకు శుక్రవారం మధ్యాహ్నం నివాళులు అర్పించారు.ఎస్.బి.ఆర్.పురం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ బాబు, విజయ శాంతిల కుమార్తెలు మూషిక, చరిత, రిషికలు స్థానిక శివాలయంలో పూజ కోసం వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి ఆర్.కే రోజా చిన్నారుల మృతదేహాలకు పుష్పమాలతో నివాళులర్పించారు. బాధిత తల్లిదండ్రులు బాబు, విజయ దంపతులను పరామర్శించారు. బాబు కుటుంబానికి అండగా ఉంటామని, ఆర్థికంగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా భాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించడానికి చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను కోరారు. ముగ్గురు చిన్నారుల మృతితో మంత్రి ఆర్.కే.రోజా చలించి పోయారు. ఎస్.బి.ఆర్పురం గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారుల మృతితో శోకసముద్రమైన ప్రజానీకానికి చూసి మంత్రి ఆర్.కే.రోజా చలించిపోయారు. ప్రపంచంలో ఎవరికి ఇలాంటి క్షోభ కలగరాదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గంగమ్మకు కార్పొరేటర్ ప్రవల్లికారెడ్డి సారె

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** తిరుపతి శ్రీతాతయ్య గుంట గంగజాతర సందర్భంగా నగరంలోని 11వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డారెడ్డి ప్రవల్లికారెడ్డి మునిశేఖర్రెడ్డి కుటుంబ సభ్యులు శుక్రవారం శ్రీతాతయ్యగుంట గంగమ్మకు సాంప్రదాయ సారే ను సమర్పించి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. 11వ డివిజన్లోని కార్పొరేటర్ నివాసంలో అమ్మవారి సారెకు పూజలు నిర్వహించి అక్కడి నుంచి డప్పులు దరువులతో గంగమ్మ ఆలయానికి ఊరేగింపుగా విచ్చేశారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి సారెను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ డివిజన్లోని వైసిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.





**గంగమ్మను దర్శించుకున్న మేయర్, డెప్యూటీ మేయర్...** జారతను పురస్కరించుకొని నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, డెప్యూటీ మేయర్ ముద్రనారాయణ వేర్వేరుగా ఆలయానికి విచ్చేసి శ్రీతాతయ్య గుంట గంగమ్మని దర్శించుకొని పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.

## వెంటాడిన ప్రమాదం... మరొకరికి తీవ్రగాయం

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** తమిళనాడు రామనాథపురం జిల్లా నైనార్ కోయిల్ గ్రామానికి చెందిన ఇళంగన్ (27), కన్నన్ (28) ఇరువురు మృతిచెందగా నగరి మున్సిపాలిటీ సత్రవాడకు చెందిన సంజయ్(29) తీవ్రగాయాలయ్యాయి. వీరు చెన్నైలోని ఒక వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నారు. వీరు తిరుపతిలో జరిగే సహ ఉద్యోగి వివాహానికి హాజరు కావడానికి పని ముగించుకొని ముగ్గురు ఒకే బైక్‌పై బయలుదేరారు. రాత్రి కావడంతో నగరి రూరల్ మండలం తడుకు పేట వద్ద వస్తుండగా అదుపుతప్పి రోడ్డుపై నిలిచి ఉన్న బొలేరో వాహనాన్ని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇళంగన్, కన్నన్ సంఘటనా స్థలంలోనే మృతి చెందగా సంజయ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని ఉన్నత వైద్య చికిత్స నిమిత్తం చెన్నైకి తరలించారు. విషయం తెలిసిన మృతుల బంధువులు, మిత్రులు ఆస్పత్రి వద్దకు చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. నైనార్‌కోయిల్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సీఐ సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# శివయ్య సేవలో రాజంపేట తెలుగుదేశం నేత సుగవాసి బాలసుబ్రమణ్యం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** రాజంపేట అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం శుక్రవారం శ్రీకాళహస్తీర స్వామిని దర్శించుకున్నారు. ఆయన సమీప బంధువైనటువంటి శ్రీకాళహస్తీశ్వర స్వామి ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. శ్రీకాళహస్తి జ్ఞాన ప్రసన్నంబికా సమేత వాయులింగేశ్వర స్వామి సన్నిధిలో పూజలు నిర్వహించి, జరగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసినటువంటి "సుగవాసి బాలసుబ్రమణ్యం మంచి మెజారిటీతో గెలుపొందాలని ఆకాంక్షిస్తూ స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి,అనంతరం తీర్థప్రసాదాలు, స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం సుగవాసి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ సార్వత్రిక ఎన్నికల్లో న్యాయానికి, అన్యాయానికి జరుగుతున్నటువంటి యుద్ధమని ఆగబలంతో అర్థబలంతో జగన్మోహన్ రెడ్డి ఎన్నో కుయుక్తులు సృష్టించి గెలుపొందాలని ఆశతో ముందుకు వచ్చాడని బాబు పాలన రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని, నిరుద్యోగ యువతీ, యువకుల జీవితాలను వెలుగు నింపేది ఒక చంద్రబాబు అని, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే ఏకైక మార్గం బాబు పాలనే రావాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంఠా అశోక్, కంఠా మునిరత్నం, కంఠా సుబ్బు, సుగవాసి రూజీత్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో తాగునీటి సమస్య లేకుండా చూడండి : ఎంపీపీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీపీ లతా బాలాజీ అన్నారు. కార్వేటినగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం వెలుగు సమాఖ్య కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నివసిస్తున్న ప్రజలకు త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. గ్రామాలలో పర్యటించి సమస్యలు గుర్తించి వాటి పరిష్కార దిశగా పనిచేయాలని సూచించారు. త్రాగునీటి పైపులు లీకేజీ, బోర్లు పనిచేయని చోట మరమత్తు చేయాలన్నారు. త్రాగునీటి సమస్యపై గ్రామాల్లో ఉంటే రైతు దగ్గర నీటిని తీసుకోవాలని ప్రజలకు అందించాలన్నారు. మండలంలో జాబు కార్డు కలిగిన వారందరికీ ఉపాధి పనులు కల్పించాలన్నారు. మండలంలో వర్షం లేని కారణంగా ఆరుతడి పంటలు పండించాలని సూచించారు. తాగునీటి సమస్యపై పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, డీఈ సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కార్తీక్ రెడ్డి, మణెమ్మ, మండల కో ఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, సర్పంచులు ఎంపీటీసీలు, సూపరిండెంట్ మోహన్ మురళి, ఈవోపీఆర్డి లక్ష్మీపతి, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

